www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -290 శనివారం 4 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి

# బిటి రోడ్డు




- వీలైనంత త్వరగా
- ట్రిపుల్ ఆర్ భూసేకరణ
- నాగ్‌పుర్ నుంచి విజయవాడ కారిడార్‌లో త్వరగాపూర్తి
- అటవీ, ఆర్ అండ్ బి అధికారులతో సమన్వయం
- రెండు శాఖల్లో ఒక్కో అధికారి నియామకం
- రీజినల్ రింగ్ రడ్డుపై సమీక్షలో సిఎం రేవంత్

2లో.

# చైనాలో కొత్త వైరస్

## అప్రమత్తం అయిన భారత ప్రభుత్వం



న్యూఢిల్లీ,జనవరి 3: ప్రజావినికిడి: చైనాలో వైరస్ పేరు హ్యూమన్ మెటానిమోవైరస్ (హెచ్ఎంపీవీ) కలకలం సృష్టిస్తోంది. అది చైనాలో ఈ వైరస్ శరవేగంగా విస్తరిస్తోంది. దీంతో చైనా ఆసుపత్రులు..ఈ వైరస్ బాధితులతో కిటకిటలాడుతోన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ వైరస్ వ్యాప్తిపై దృష్టి కేంద్రీకరించాలంటూ నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం ఆదేశించింది. శ్వాస కోశ లక్షణాలు, ఇతర ఫ్లూ కేసులను నిశితంగా పరిశీలించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. మరోవైపు ఈ వైరస్ శరవేగంగా వ్యాపిస్తోన్న నేపథ్యంలో అంతర్జాతీయ ఏజెన్సీలతో భారత ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది. ఫ్లూ, ఇతర శ్వాస కోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగా ఉంటాయని వైద్యులు వెల్లడిస్తున్నారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా ఉండడంతోపాటు శ్వాస తీసుకోవడం

మిగతాది 2లో...



## అల్లు అర్జున్ కు భారీ ఊరట...

- రెగ్యులర్ బెయిల్ మంజూరు
- సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో బన్నీకి భారీ ఊరట
- రూ. 50 వేల రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశం

2లో

## గత పదేళ్లలో పేదల కోసం

# 4 కోట్ల ఇళ్లు కట్టాం

- నా కోసం నేనో ఇల్లు కట్టుకోలేదనే విషయం దేశానికి తెలుసు: ప్రధాని మోదీ
- మేం అద్దాల మేడలో ఉండటం లేదన్న ప్రధాని
- పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుకుందన్న ప్రధాని
- బీజేపీలోనే అసలైన విపత్తు ఉందన్న కేజ్రీవాల్



న్యూఢిల్లీ,జనవరి 3: ప్రజావినికిడి:

తన కోసం ఇల్లు కట్టుకోలేదన్న విషయం దేశం మొత్తానికి తెలుసని, కానీ గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించి వారి కలలను సాకారం చేశామని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించిన పలు నివాస సముదాయాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తాము నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని... కానీ తానేమీ అద్దాల మేడలో ఉండటం లేదన్నారు. మిగతాది 2లో...

## కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో ఏపీ మంత్రులు



2లో

- మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- ఎన్నికల వేళ హామీ ఇచ్చిన కూటమి
- మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన సీఎం
- అధ్యయనం నిమిత్తం కర్ణాటకలో ఏపీ మంత్రులు
- కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం

## రైతులు యాచించాలని

# రేవంత్‌రెడ్డి కుట్ర

### రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ బొంద పెట్టింది : కేటీఆర్



హైదరాబాద్,జనవరి 3: ప్రజావినికిడి:

కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రైతులు యాచించాలని రేవంత్ రెడ్డి అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజు చేయాలని, వ్యవసాయాన్ని స్థిరీకరించాలని, ఎవరూ ఆలోచించని విధంగా విప్లవాత్మకమైన పథకానికి రూపకల్పన చేశారు. రైతుల మీద ప్రేమ ఉండే నాయకుడు కాబట్టి.. కేసీఆర్ రైతుకు పెట్టుబడి ఇవ్వాలని ఆలోచన చేశారు. దాన్ని అమలు చేశారు. ఒకసారి కాదు.. వరుసగా 11 సీజన్లకు దరఖాస్తు, దండం పెట్టే అక్కర్లేకుండా.. నేరుగా వారి ఖాతాల్లో నిధులు జమ చేశారు. రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారు కేసీఆర్. 12వ సీజన్ వేసేందుకు పైసలు జమ చేశాం. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఉత్తరం రాసి ఆపారు అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాది దాటిపోయినా రైతుబంధు రూపంలో రూపాయి కూడా రైతులకు ఇవ్వలేదు. 12వ సీజన్ కింద రూ. 7500 కోట్లు మేమే వేసేటోళ్లం. మేం దాచిపెట్టిన రూ. 7500 కోట్లను వాళ్లు రైతుల ఖాతాల్లో వేశారు. కొత్తగా ఇవ్వకపోగా.. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరిట బిల్డప్ ఇచ్చారు. రైతులను రాజులను చేస్తాం అని రాహుల్ గాంధీ చేత ఉపన్యాసాలు ఇప్పించారు.

## బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబు



- క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళిక ఉందని వెల్లడి
- క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు

2లో.

## కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు

- 6న విచారణకు హాజరు కావాలని ఆదేశం
- ఇప్పటికే 7న విచారణకు రావాలని ఇడి నోటీసులు
- అర్వింద్ కుమార్, బిఎల్ఎన్‌రెడ్డికి నోటీసులు జారీ చేసిన ఎసిబి
- 8, 10 తేదీల్లో విచారణకు రావాలని స్పష్టీకరణ



2లో.

# మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

## రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు



న్యూఢిల్లీ,జనవరి 3: ప్రజావినికిడి: వైద్య కళాశాలల్లో మెడికల్ సీట్లు ఖాళీగా ఉండటానికి వీల్లేదని ,మెడికల్ సీట్లకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో సహా ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. వైద్య విద్యకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా సీట్లు ఖాళీగా ఉండటంపై ఏప్రిల్ 2023లో సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో వైద్యుల కొరత ఉండటం, మరోవైపు ఇలా సీట్లు మిగిలిపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో చర్యలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రతినిధులతో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తాజాగా కొన్ని సిఫార్సులు చేయడంతో ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ అంశానికి సంబంధించిన పిటిషన్‌ను నేడు విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. మెడికల్ సీట్లు ఖాళీగా ఉండకూడదని స్పష్టం చేసింది. వివిధ భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఆ తర్వాత ఓ కచ్చితమైన ప్రతిపాదనతో వస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించిన న్యాయస్థానం.. మూడు నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ తదుపరి విచారణ ఏప్రిల్‌లో చేపడతామని తెలిపింది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# గత పదేళ్లలో పేదల కోసం 4 కోట్ల ఇళ్లు కట్టాం

(మొదటి పేజి తరువాయి)

ఢిల్లీ ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ ప్రభుత్వం లిక్కర్, స్కూల్, పొల్యూషన్ స్కాంలకు పాల్పడిందని విమర్శించారు. బహిరంగంగానే అవినీతికి పాల్పడుతున్నారన్నారు. గత పదేళ్లుగా ఢిల్లీని ఓ విపత్తు చుట్టుముట్టిందని ఆమ్ ఆద్మీ పార్టీని ఉద్దేశించి అన్నారు. ఇప్పుడు ప్రజలు ఆ విపత్తుకు వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధమయ్యారని వ్యాఖ్యానించారు.

**బీజేపీలోనే అసలైన విపత్తు: కేజ్రీవాల్:** అసలైన విపత్తు బీజేపీలోనే ఉందంటూ ప్రధాని మోదీకి మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీలో విపత్తు లేదని, బీజేపీలోనే ఉందన్నారు. అసలు బీజేపీకి ఢిల్లీలో సీఎం అభ్యర్థి లేరని, ఆ పార్టీకి ఎలాంటి విజన్ లేదని, ఢిల్లీ ఎన్నికలకు సంబంధించి ఆ పార్టీకి అసలు అజెండానే లేదని కేజ్రీవాల్ మూడు పాయింట్లతో విమర్శలు గుప్పించారు. వేల కోట్లతో భవనం నిర్మించుకున్న వ్యక్తి... వేల కోట్లతో విమానంలో తిరిగే వ్యక్తి... లక్షల విలువ చేసే సూట్ ధరించే వ్యక్తి నుంచి అద్దాల మేడ ప్రస్తావన రావడం విడ్డూరంగా ఉందన్నారు.

# కర్ణాటకలో ఆర్టీసీ బస్సుల్లో ఏపీ మంత్రులు

జనవరి 3: ప్రజావినికిడి:

ఏపీలో తాము అధికారంలోకి వస్తే మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పిస్తామని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎన్నికల హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ హామీని నెరవేర్చేందుకు సీఎం చంద్రబాబు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, అధ్యయనం నిమిత్తం ఏపీ మంత్రివర్గ ఉపసంఘం కర్ణాటకలో పర్యాటిస్తోంది. మంత్రివర్గ ఉపసంఘం సభ్యులైన రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఏపీ హోంమంత్రి అనిత, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి నేడు కర్ణాటక మంత్రి రామలింగారెడ్డిని, కర్ణాటక అధికారులను కలిశారు. వారితో సమావేశమై మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలుపై చర్చించారు. కర్ణాటకలో పర్యటన సందర్భంగా ఏపీ మంత్రులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఉచిత ప్రయాణంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సమగ్ర నివేదికను సీఎం చంద్రబాబుకు సమర్పించనున్నారు.

# అల్లు అర్జున్ కు భారీ ఊరట...

## రెగ్యులర్ బెయిల్ మంజూరు

జనవరి 3: ప్రజావినికిడి:

టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు భారీ ఊరటను కల్పించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. రూ. 50 వేల రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. రిమాండ్ ముగిసిన నేపథ్యంలో ఇటీవల జరిగిన కోర్టు విచారణకు అల్లు అర్జున్ వర్చువల్ గా హాజరయ్యారు. అదే రోజున రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాదులు పిటిషన్ వేశారు. రెగ్యులర్ పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు ఈరోజు తీర్పును వెలువరించింది. బన్నీకి రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతో ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.కాగా, బెయిల్ మంజూరు సందర్భంగా కోర్టు అల్లు అర్జున్ కు పలు షరతులు విధించింది. ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో హాజరుకావాలని ఆదేశించింది. ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయరాదని స్పష్టం చేసింది. ఈ మేరకు అల్లు అర్జున్ తరపు న్యాయవాది అశోక్ రెడ్డి వెల్లడించారు.

# చైనాలో కొత్త వైరస్

(మొదటి పేజి తరువాయి)

ఇబ్బందిగా ఉంటుందని వివరిస్తున్నారు. అయితే వైరస్ తీవ్రత అధికంగా ఉంటే.. బ్రాంకైటిస్, నిమోనియాకు దారి తీయవచ్చని చెబుతున్నారు. ఇక ఈ వైరస్ సోకితే.. వ్యాధి లక్షణాలు బయటపడడానికి మూడు నుంచి ఆరో రోజుల వ్యవధి పడుతుందని అంటున్నారు. కానీ ఈ వైరస్.. చిన్నారులు, వృద్ధులు, రోగ నిరోధక శక్తి లేని వారికి సోకే అవకాశమున్నట్లు పలు వైద్య సంస్థలు ఇప్పటికే స్పష్టం చేశాయి.వైరస్ వ్యాపించిన ప్రాంతాలను తాకిన తర్వాత నోరు, ముక్కు, కళ్లను తాకితే ఈ వైరస్ వ్యాప్తి చెందుతోంది.

# బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,జనవరి 3: ప్రజావినికిడి:



తమ ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించారని చెప్పారు. గ్రామీణ ప్రతిభను వెలికి తీయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేస్తున్నామని చెప్పారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబును భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పు÷-లలెల గోపీచంద్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బ్యాడ్మింటన్‌ను ప్రోత్సహించాలని పు÷-లలెల గోపీచంద్ అకాడమీ ఏర్పాటు చేశారని చెప్పారు. అనేకమంది క్రీడాకారులను తయారు చేసిన ఘనత గోపీచంద్ అకాడమీది అని తెలిపారు. బ్యాడ్మింటన్ ప్రోత్సాహానికి కూడా తాము ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 3వ తేదీనుంచి 10వ తేదీవరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్ జరుగుతుందని వివరించారు. గచ్చిబౌలి స్టేడియంలో ఈ టోర్నమెంట్ జరుగుగుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. దేశంలో బ్యాడ్మింటన్‌కు మంచి గ్రోత్ ఉందని.. వచ్చే ఏడాది నుంచి అంతర్జాతీయ టోర్నమెంట్లు నిర్వహిస్తామని భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పు÷-లలెల గోపీచంద్ తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అండర్ 19 ఆల్ ఇండియా జూనియర్, ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బ్రోచర్‌ను మంత్రి శ్రీధర్ బాబు లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా పు÷-లలెల గోపీచంద్ మాట్లాడారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు మంత్రి శ్రీధర్ బాబు ప్రెసిడెంట్ అయ్యాక మొదటిసారి కలిశామని అన్నారు. ఈరోజు నుంచి జనవరి 10వ తేదీ వరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంక్ టోర్నమెంట్ జరుగుతుందని తెలిపారు. 7వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ పెట్టాలనే నిర్ణయం మంచిదని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే క్రీడాకారులకు ఇన్‌ప్రాస్ట్రక్చర్ అవసరమని చెప్పారు. క్రీడాకారులకు ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుందని అన్నారు. స్పోర్ట్స్‌పై విధిస్తున్న జీఎస్టీ తీసివేస్తే బాగుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ తీసివేస్తే క్రీడాకారుల తయారీకి ప్రోత్సహించినట్లుగా ఉంటుందని పుల్లెల గోపిచంద్ పేర్కొన్నారు.

# ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బిటి రోడ్డు

హైదరాబాద్,జనవరి 3: ప్రజావినికిడి:

రీజినల్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ కోసం జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ ప్రక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.సచివాలయంలో ఆర్‌ఆర్‌ఆర్, జాతీయ, రాష్ట్ర రహదారులపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. భూ సేకరణపై అటవీ శాఖ పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అటవీ, ఆర్‌అండ్‌బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, రెండు శాఖలు ప్రత్యేక అధికారులను నియమించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని రోడ్డు వెడల్పు ఉండేలా డిజైన్ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం విడతల వారీగా నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి తెలంగాణ జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ ప్రక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటవీశాఖ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అటవీశాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని,రెండు శాఖల్లో ఒక్కో అధికారిని ఇందుకు ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. రెండు శాఖలు సమావేశమై సంబంధిత శాఖల పరిధిలోని భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రోడ్డు వెడల్పు ఉండే విధంగా డిజైన్ చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలతో సహా ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని ఆదేశించారు. ఇందుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక ఏ గ్రామానికి రోడ్డు లేదనే మాట వినబడొద్దని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు.

# గత పదేళ్లలో భ్రష్టుపట్టిన పరిపాలన

## అధికారంలోకి రాగానే గాడిన పెట్టాం -అప్పుల కారణంగా మరిన్ని పనులు చేపట్టలేకపోతున్నాం

## గెజిటెడ్ ఆఫీసర్స్ డైరీ ఆవిష్కరణలో సిఎం రేవంత్

హైదరాబాదజనవరి 3: ప్రజావినికిడి:



గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం పరిపాలన వ్యవస్థను భ్రష్టు పట్టించిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిపాలన వ్యవస్థను పునరుద్ధరించే ప్రయత్నం చేశామని ఉద్ఘాటించారు.. సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు సీఎం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కష్టకాలంలో బాధ్యతలు చేపట్టిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ప్రత్యేక రాష్ట్రంలో మీరు ఎదుర్కొన్న ఇబ్బందులు అందరికీ తెలుసునని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో ఒక గొప్ప అవకాశం తమ ప్రభుత్వానికి ఇచ్చారని గుర్తుచేశారు. తాము అధికారంలోకి రాగానే తెలంగాణ ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీ నెల మొదటి తేదీన జీతాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంపై ఆధారపడి ప్రజల కోసం పనిచేసే వారికి ప్రతీ నెలా మొదటి తేదీనే జీతాలు ఇస్తున్నామన్నారు. అక్కడక్కడా కొన్ని సమస్యలు ఉన్నాయని అన్నారు. ఆర్థిక పరిస్థితుల వల్ల ప్రభుత్వానికి ఆదాయం లేకపోవడంతో కొన్ని సమస్యలను పరిష్కరించలేకపోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు.'ప్రతీ నెల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రూ.18500 కోట్లు. ఇది ప్రభుత్వ అవసరాలకు సరిపోవడం లేదు. అన్నీ సక్రమంగా నిర్వహించాలంటే రూ.30వేల కోట్లు కావాలి. వచ్చే ఆదాయంలో రూ.6500కోట్లు ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు, ఇతర అవసరాలకు చెల్లిస్తున్నాం. మరో రూ. 6500 కోట్లు ప్రతీ నెల అప్పులు చెల్లించాల్సిన పరిస్థితి. మిగిలిన రూ. 5500 కోట్లలో సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిన పరిస్థితి. కనీస అవసరాలకు ప్రతీ నెల రూ. 22500 కోట్లు కావాలి. వచ్చిన ఆదాయంతో పోలిస్తే రూ.4000 కోట్లు తక్కువ పడుతోంది. సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు చేర్చేది ఉద్యోగులే. మేము అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రంలో సామాజిక మార్పును తీసుకొచ్చాం. ఆర్థికపరమైన మార్పులు తీసుకురావాలంటే ఇంకా కొంత సమయం పడుతుంది. రాష్ట్ర ఆదాయాన్ని పారదర్శకంగా ఖర్చు చేసేందుకు మీరు ఎలాంటి సలహాలు ఇచ్చినా తీసుకుంటాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'ప్రభుత్వ ఆదాయం ప్రతీ నెలా మరో రూ.4000 కోట్లు పెంచుకోవాలి. సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలి. ఈ ప్రభుత్వం మనది?ఆదాయాన్ని పెంచాలన్నా, పెంచిన ఆదాయం పంచాలన్నా మీ చేతుల్లోనే ఉంది. మీ సమస్యలు చెప్పండి? పరిష్కారానికి కార్యాచరణ చేపడతాం. ఈ ప్రభుత్వం మీ సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరిస్తుంది. సమస్యల పరిష్కారానికి మీరు ధర్నాలే చేయాల్సిన అవసరం లేదు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయి. రాజకీయాల కోసం కొందరు నిరసనలు, ధర్నాలకు ప్రేరేపిస్తున్నారు. వారి ఉచ్చులో పడితే చివరకు నష్టపోయేది మీరే. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని మాకు ఉన్నా చేయలేని పరిస్థితి. సర్వశిక్షా అభియాన్ కేంద్ర ప్రభుత్వ స్కీమ్. ఆ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే అవకాశం లేదు. నిబంధనలకు విరుద్ధంగా రెగ్యులరైజ్ చేస్తే న్యాయస్థానాల్లో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అవకాశం లేకపోయినా రెగ్యులరైజ్ చేయాలని పట్టుబడితే సమస్య పెరుగుతుంది తప్ప పరిష్కారం కాదు. ప్రభుత్వ ఆదాయం పెంచుకునేం దుకు మీ సహకారం కావాలి. మీ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తాం. మిమ్మల్ని కష్టపెట్టి మీకు నష్టం కలిగే పనులు మా ప్రభుత్వం చేయదు' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి జి ఓ అధ్యక్ష్యుడు ఏలూరి శ్రీనివాసరావు , టీజీఓ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,సహ అధ్యక్ష్యుడు శ్యామ్ , రాష్ట్ర నేతలు ఉపేందర్ రెడ్డి, జగన్మోహన్ రావు, లక్ష్మణ్ గౌడ్, కృష్ణాయాదవ్, సహదేవ్ ,రామకృష్ణ గౌడ్ ,దీపారెడ్డి,సుజాత ,పరమేశ్వర్ రెడ్డి ,అస్నాల శ్రీనివాస్ 33 జిల్లాల టీజీఓ అధ్యక్ష్య,కార్యదర్శులు పాల్గొన్నారు.

# కెటిఆర్‌కు ఎసిబి నోటీసులు

హైదరాబాద్ జనవరి 3: ప్రజావినికిడి: ఫార్ములా ఈ రేస్ కారు రేసింగ్ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల 6వ తేదీ ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో ఎసిబి అధికారులు పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేస్ కారు రేసింగ్ కేసులో ఎసిబి ఇప్పటికే కెటిఆర్‌ను ఎ1 నిందితుడిగా చేరుస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అయితే ఇదే కేసులో మాజీ మంత్రి కెటిఆర్‌కు ఇడి అధికారులు కూడా నోటీసులు జారీ చేశారు. ఈ నెల 7వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే 7వ తేదీన ఇడి అధికారుల ఎదుట హాజరు కావాల్సి ఉన్న సమయంలో ఎసిబి అధికారులు ఒకరోజు ముందు నోటీసులు జారీ చేసి విచారణకు పిలవడం చర్చనీయాంశమైంది.



**ఎసిబి దర్యాప్తు ముమ్మరం**


ఫార్మూలా ఈ రేస్ కేసులో దర్యాప్తును ఎసిబి ముమ్మరం చేసింది. తెలంగాణ మున్సిపల్ శాఖ, ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్ (ఎఫ్ఈవో)ల మధ్య జరిగిన ఒప్పందం, అందులో చోటుచేసుకున్న ఉల్లంఘనలపై అధ్యయనం చేస్తోంది. ఈ క్రమంలోనే కేసు ఫిర్యాదుదారు ఎంఏయూడీ(పురపాలక శాఖ) ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నుంచి పలు విడతలుగా ఎసిబి సమాచారం సేకరించింది. ఇటీవల దానకిశోర్ నుంచి సుమారు ఏడు గంటల పాటు విచారించిన ఎసిబి పలు వివరాలను తీసుకుంది. వాటి ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకెళ్లే పనిలో ఉంది. ఈ క్రమంలో కెటిఆర్‌కు నోటీసులు జారీ చేసింది.ప్రాథమిక దర్యాప్తు క్రమంలో ఎంఏయూడీ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఒప్పందంలో చోటు చేసుకున్న పలు కీలక ఉల్లంఘనలను ఎసిబి ఇప్పటికే గుర్తించినట్లు తెలుస్తోంది. వీటి కేంద్రంగా నిందితులను విచారించే అవకాశం కనిపిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారంహైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్‌ను నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వానికి,లండన్ ఎఫ్ఈవోల మధ్య 2022 జనవరిలోనే ఒప్పందం కుదిరిందని, సంబంధిత దస్త్రం ఎంఏయూడీలో ఇప్పుడు అందుబాటులో లేదని గుర్తించినట్లు సమాచారం. అదే ఏడాది జులై 11న జారీ చేసిన జీవోలో మాత్రం లెటర్ ఆఫ్ ఇంటెంట్ గురించి ప్రస్తావన ఉన్నట్లు వెల్లడైంది. రేసు నిర్వహణకు సంబంధించి అధికారిక ఒప్పందంపై సంతకం చేయడానికి ముందే ఆ జీవో ఆధారంగా మున్సిపల్ శాఖ అప్పటి మంత్రి కెటిఆర్ అధ్యక్షతన నాటి ప్రభుత్వం మేనేజింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తేలింది. 2022 అక్టోబర్ 25న హైదరాబాద్‌లో 9,10,11,12 సీజన్‌లలో ఫార్ములా ఈ రేస్‌లను నిర్వహించేందుకు ఎంఏయూడీ, ఎఫ్ఈవో, ఏస్ నెక్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య త్రైపాక్షిక (మొదటి) ఒప్పందం కుదిరింది. దీనిని కుదుర్చుకునేటప్పుడు, సీజన్9 కోసం నిధులను ఖర్చు చేయడానికి అర్వింద్‌కుమార్ ప్రభుత్వంలోని కాంపిటెంట్ అథారిటీ నుంచి ఆమోదం తీసుకోలేదని, ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని గుర్తించినట్లు సమాచారం.

ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో వరుసగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్న సంగతి విదితమే. ఎసిబి కేసు ఆధారంగా విదేశీ సంస్థకు నిధులు బదిలీ చేయడంలో అధికార దుర్వినియోగం జరిగిందనే కోణంలో ఇడి కూడా రంగంలోకి దిగింది. ఎసిబి ఎఫ్ఐఆర్ ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసు ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించింది. మాజీ మంత్రి కెటిఆర్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొంది. ఇందులో భాగంగానే విచారణ కోసం ఇడి కూడా నోటీసులను జారీ చేసింది. ఫార్ములా ఈ రేస్ కేసులో నిధుల మళ్లింపుపై విచారణ జరుపుతున్న ఇడి జనవరి 7వ తేదీన విచారణకు హాజరు కావాలని కెటిఆర్‌కు నోటీసులు ఇచ్చింది. అంతేకాకుండా ఈ కేసులో ఎ2గా ఉన్న సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్‌కుమార్, హెచ్ఎండిఎ మాజీ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్‌రెడ్డి(ఎ3)లకు కూడా నోటీసులు జారీ అయ్యాయి. బిఎల్ఎన్ రెడ్డి జనవరి 2వ తేదీన హాజరు కావాల్సి ఉన్నప్పటికీ గైర్హాజరయ్యారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 4 జనవరి 2025

# ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు

### తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం



ప్రజావినికిడి, (ఎల్బీనగర్):జనవరి 3:
అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది మహిళల చదువుల కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి నిరంతరం విశేష కృషిచేసిన సామాజిక ఉద్యమకారుని సమాజంలో ఎన్నో అవరోధాలు అవమానాలను ఎదుర్కొని ధైర్యంగా ముందుకు వెళ్లిన సావిత్రిబాయి పూలే ఈ సందర్భంగా వారికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సమావేశానికి అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షురాలు సావిత్రి పట్నాలు,రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాస చారి సలహాదారులు బొడ్డుపల్లి మాధవచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయ్ పూలే జన్మదిన వేడుకలు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జనవరి 3,
స్వర్గీయ సావిత్రి భాయ్ పూలే జన్మదినం సందర్భంగా వజీర్ ప్రకాష్ గౌడ్ మాజీ కార్పొరేటర్ సహకారముతో న్యూ మారుతీ నగర్ మహిళా భవనము నందు శ్రీ స్వరాజ్య లక్ష్మి జానవిజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షురాలు,శ్రీ లక్ష్మి మహిళా మండలి అధ్యక్షురాలు కామక్షి అమ్మ ఆధ్వర్యములో అతిధులుగా ముద్దగోని రామ్ మోహన్ గౌడ్, ప్రముఖ సామజిక సేవ కార్యకర్త,లయన్ డాక్టర్ బి.విజయ్ రంగ వారి జన్మదినం సందర్భంగా సావిత్రి భాయ్ పూలే భారత దేశములో సమాజానికి, మహిళలకు చేసిన సేవల గురించి పలువురు ఉపన్యాసించారు. మొట్టమొదటి భారత దేశం మహిళా ఉపాధ్యానిగా మహిలల కోసం ఎన్నో పోరాటాలు చేసిన గొప్ప మనిషిని గుర్తించి నేడు జనవరి 3 తెలంగాణ ప్రభుత్వం మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించినందుకు ధన్యవాదములు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వము మహిళల కోసం అనేక పథకాలు ప్రకటిస్తూ వారి అభివృద్ధి కి సహకరించాలని అనేక పథకాలకు నాంది పలికారు.అలాగే జానవిజ్ఞాన వేడి క్యాలెండరు ఆవిష్కరించారు.

## గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా సావిత్రిబాయి పూలే..

### షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా సావిత్రి బాయి పూలే అని షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ఉన్నత పాఠశాలల్లో మహాత్మా సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ ఐఎన్ టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రఘు బస్వమప్ప కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇబ్రహీం కొంకలచెన్నయ్య ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
మినిస్టర్స్ క్వార్టర్ లో రోడ్డు,భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలిపిన ఎమ్మెల్యే స్టాప్..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):నూతన సంవత్సరం సందర్భంగా ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కార్యాలయంలో స్టాఫ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన శివ ప్రకాష్



ప్రజావినికిడి,(షాద్ నగర్): బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్,అజయ్ కుమార్,రవి యాదవ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్ సమస్యను పరిశీలించిన కార్పొరేటర్ పవన్



ప్రజావినికిడి,(క్రొత్తపేట):
శుక్రవారం రోజు కొత్తపేట డివిజన్ బాలాజీ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్ సమస్యను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ కాలనీలో పాత డ్రైనేజీ లైన్ అంత పాడైపోయి డ్రైనేజీ మురికి నీళ్లు అంత రోడ్లపైకి బయటకు వస్తున్నాయని ప్రజలకు చాల ఇబ్బంది కరంగా మారుతుందని జలమండలి ఎఈ శ్రవంతి రెడ్డి కి తెలియజేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వెంటనే నూతన డ్రైనేజ్ లైన్ పనులు ప్రారంభించాలని వారిని కోరడం జరిగింది.ఈ పరిశీలనలో జలమండలి అధికారులు అరీఫ్, దయాకర్,కాలనీ సెక్రెటరీ స్వామి, నాయకులు మంచి రాజేష్,యాదయ్య, గణేష్,సూర్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగులోనూ ఇక ప్రభుత్వ ఉత్తర్వులు

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి,జనవరి 3: ప్రజావినికిడి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులను తెలుగులోనూ జారీ చేయాలని నిర్ణయించింది. ఆంగ్లం, తెలుగు.. రెండు భాషల్లోనూ ఉత్తర్వులు ఇవ్వాలని ఈ మేరకు వివిధ శాఖలకు ఆదేశాలు జారీ చేసింది. మొదట ఆంగ్లంలో ఉత్తర్వులు ఇచ్చి అప్‌లోడ్ చేయాలని.. రెండు రోజుల్లోగా తెలుగులోనూ అవే ఉత్తర్వుల జారీకి చర్యలు తీసుకోవాలని వివిధ శాఖలకు సాధారణ పరిపాలన శాఖ సూచించింది. ఉత్తర్వుల అనువాదానికి డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ సేవలు వినియోగించుకోవాలని తెలిపింది. ఈ మేరకు జీఏడీ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు.పాలనా వ్యవహారాలు, ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులోనే జారీ చేసేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇటీవల విజయవాడలో నిర్వహించిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభ తీర్మానించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల కవులు, రచయితలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అన్నదాన ప్రభువే శరణమయ్యప్ప హరిహర సుతనే శరణమయ్యప్ప..

### శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరం లో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం..

### అన్నప్రసాద వితరణ గావించిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి..

### కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మరియు పట్టణ కౌన్సిలర్లు,బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. హరిహర పుత్రుని ఆజ్ఞ లేనిదే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం గావించే అదృష్టం లేదంటున్నారు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి,గురువారం రోజు షాద్ నగర్ పట్టణంలో స్థానిక శివ మారుతి అయ్యప్ప గీతా మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని గావించారు.మండలం రోజులపాటు అత్యంత కఠిన దీక్షతో, అయ్యప్ప మాలలు ధరించి,ప్రతినిత్యము అయ్యప్ప స్వామి పూజలు గావించి, శ్రద్ధాసక్తులతో అయ్యప్ప స్వామిని సేవించి,క్షణక్షణం అనుక్షణం అయ్యప్ప స్వామిని మనుషులు తలుచుకునే అయ్యప్ప స్వాములకు ఒక్కరోజైనా అన్నప్రసాద వితరణ గావించే అదృష్టం తనకు దక్కిందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. హరిహర సుతుని ఆశీస్సులతో,చల్లని చూపులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆకాంక్షించారు. అయ్యప్ప స్వాములు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అన్న ప్రసాద వితరణ గావించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తో పాటు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రెడ్డి కౌన్సిలర్లు రేటికల్ నందిశ్వర్, వెంకట్రాంరెడ్డి, జూపల్లి కౌశల్య శంకర్,ఈశ్వర్ రాజు,కానుగ అనంతయ్య,సుదీర్, మానస యాదగిరి,పిల్లి శేఖర్, అడ్డు అజాజ్, వావిలాల సుజీవన్,మాజీ జడ్పిటిసి తనయుడు



రామక్రిష్ణ, కొందుర్గు బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ నర్సిమ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,రవిందర్ రెడ్డి, జంగిలి కుమార్, ఎల్లికట్ట శ్రీనివాస్ రెడ్డి,దినేష్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# జెన్‌కో కార్యాలయం వద్ద అభ్యర్థుల ధర్నా

హైదరాబాద్,జనవరి 3: ప్రజావినికిడి:
టీజీ జెన్‌కోలో కొలువుల భర్తీకి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయి నాలుగు నెలలు గడుస్తున్నా.. ఇప్పటికీ ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో జెన్‌కో రాతపరీక్షలో ఉత్తీర్ణత సాధించి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులంతా.. నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిన్న జెన్‌కో కార్యాలయం వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జెన్‌కో అభ్యర్థుల ఆందోళనలపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. టీజీ జెన్‌కోలో ఏం జరుగుతుంది..? అపాయింట్‌మెంట్ లెటర్స్ ఎందుకివ్వడం లేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. జెన్‌కోలో ఏఈ, కెమిస్ట్ పరీక్ష రాసి, ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు ఎంతకాలం ఎదురుచూపులు చూడాలని ఆర్ఎస్పీ నిలదీశారు. టీచర్లు, స్టాఫ్ నర్సులు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు, ఫిజికల్ డైరెక్టర్లు, గ్రూప్ 4 అభ్యర్థులందరికీ నియామక పత్రాలు ఇచ్చి, వీరికి మాత్రమే ఎందుకు ఇవ్వడం లేదు? అని




అడిగారు. సీఎండీ, ఇతర అధికారులేమో ప్రభుత్వం ఇవ్వాలి.. మా చేతిలో ఏం లేదంటరు.. సంబంధిత మంత్రి గారేమో నాలుగు సార్లు కలిసినా పట్టించుకోరు. పరీక్ష నిర్వహిస్తారు.. ఫలితాలు విడుదల చేస్తారు.. వెరిఫికేషన్ చేస్తారు.. ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుంటరు.. ఆఖరికి బాండ్ పేపర్ కూడా రాయించుకోని రోడ్ల మీద వదిలేస్తరా..? వాళు ఏం పాపం చేసింద్రు..? వీళ్లు తెలంగాణ ప్రాంతీయులు కాదా..? లేదంటే వీల్లు కూడా నాలుగువేల మంది సర్వ శిక్ష అభియాన్ టీచర్ల మాదిరిగా, రోడ్ల మీద టెంట్లు వేసుకొని ధర్నాలు చేయాలా? ఆలస్యం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటి? ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే??? ఇట్లనే ఉంటే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని పారదోలడం ఖాయం అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# కమ్మ సేవా సమితి 2025
## నూతన సంవత్సర కేలండర్ ను ఆవిష్కరించిన

**పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే,కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆరేకపూడి గాంధీ..**






ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ డివిజన్ కమ్మ సేవా సమితి 2025 నూతన సంవత్సర కేలండర్ ను ఆవిష్కరించిన పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎంఎల్ఏ,కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆరేకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కమ్మ కులంలో అందరం ఐక్యతతో ముందుకు పోవాలని,ఇతర కులాలను గౌరవించి సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. రాష్ట్రంలో మొదటి కేలండర్ షాద్ నగర్ కమ్మ సేవా సమితి ది, రెండోవ కేలండర్ భాగ్యనగర్ కమ్మ సంఘం ది,మూడవ కేలండర్ రాష్ట్ర సంఘం ది ఆవిష్కరించడం ఆనవాయితీగా రావడం,ప్రతీ సంవత్సరం ఎన్ని పనులు ఉన్నా షాద్ నగర్ రావడం సంతోషం గా ఉంటుందని అన్నారు. ఏమైనా ఎన్ని సమస్యలు ఉన్నా మీకు అండగా ఉంటానని, ఏ సమస్య ఉన్నా నిర్మొహమాటంగా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.కమ్మ సామాజిక వర్గంలో రాబోవు తరాల భవిషత్ కొరకు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఒక గొప్ప నిర్మాణం చేయాలని, త్వరలో ముఖ్యమంత్రి నీ కలసి స్టల వివాదం పరిష్కారం గురించి మాట్లాడ భోతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అతిధులు యాదవా చారి,మండవ రవి, కమ్మ సేవా సమితి షాద్ నగర్ అధ్యక్షులు పాతూరి వెంకట రావు, కార్యదర్శి పినపాక ప్రభాకర్ రావు,సలహా దారులు బందారుపల్లి నాగేశ్వర్ రావు,గుదే వసంత రావు, మండవ మురళీధర్ రావు, యడ్ల శ్రీను, పాతూరి సత్యనారాయణ, యర్రయ్య, హరికృష్ణ, శేషు,మలినేని సాంబశివ రావు, ఆలూరి శ్రీను,గుదే మనీష్, నువ్వుల నాగేశ్వర్ రావు కొత్త ప్రభాకర్,కట్ట హరి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్
## చింతల అరుణ సురేందర్ యాదవ్..



ప్రజావినికిడి, (నాగోల్):
శుక్రవారం రోజు నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ-సురేందర్ యాదవ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళా విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికై పోరాడిన భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రి బాయి పూలేకులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా,శూద్రుల, అస్పృశ్యుల,మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ బాధ్యతగా విశ్వసించిన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచిన మహనీయురాలు సమాజంలోని కులతత్వం,పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరిక కూడా ఆమె కేవలం మహాత్మా జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసుకానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా సమాజం గుర్తించింది.ప్రభుత్వం ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం మనందరికీ గర్వకారణం

# మొదలైన హైదరాబాద్ ఎగ్జిబిషన్
## ప్రారంభించిన మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం



హైదరాబాద్ జనవరి 3: ప్రజావినికిడి: హైదరాబాద్ నాంపల్లిలో నుమాయిష్ సందడి మొదలైంది. ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 84వ అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శనశాలను రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. 1938లో నిజాం కాలంలో మొదలైన నుమాయిష్‌కు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి సందర్శకులు వస్తారు. సందర్శకుల సౌకర్యార్థం ఎగ్జిబిషన్ సొసైటీ గాంధీభవన్, అజంతా, గోషామహల్ గేట్‌లను అందుబాటులో ఉంచింది. సీసీ కెమెరాలు, భద్రతా బలగాలతో పాటు.. సందర్శకులు మైదానంలో తిరిగేందుకు ఏర్పాట్లు చేశారు. జమ్మూకశ్మీర్ డ్రై ఫ్రూట్స్, హ్యాండ్ క్రాఫ్ట్స్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ నుంచి హస్తకళ వస్తువులు ప్రదర్శనలో ఉంటాయి. దేశంలోని అత్యుత్తమ బ్రాండ్ల ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు అన్ని రకాల స్టాల్స్ అందుబాటులో ఉంటాయి. రోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు, వారాంతాలు, సెలవు రోజుల్లో రాత్రి 11 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికలు
## : బీవీ రాఘవులు



సంగారెడ్డి, జనవరి 3: ప్రజావినికిడి: రాజకీయ స్వార్థం కోసమే జమిలి ఎన్నికల కోసం బీజేపీ ప్రయత్నిస్తున్నదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు విమర్శించారు. సంగారెడ్డి సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రయోజనం కోసమే ఒకే దేశం, ఒకే ఎన్నికని బీజేపీ కుట్రలు పన్నుతున్నది. పార్లమెంట్‌లో జమిలి బిల్లు పాస్ కాదని విషయం తెలిసినా హైలెట్ కావడం కోసమే బీజేపీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రంలో మంత్రులు కస్తూర్బా ఉద్యోగుల సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. పంజాబ్‌లో గత 39 రోజులుగా రైతులు ఉద్యమం చేస్తున్నారు. దలేవాల్ అనే రైతు నాయకుడు హాస్పిటల్‌లో నిరాహార దీక్ష చేస్తున్నారు . అయినా కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళనలపై స్పందించకపోవడం దారుణమన్నారు. కస్తూర్బా గాంధీ ఉద్యోగులు గత 25 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్‌లపై దృష్టి సారించాలి. ఉద్యోగులను చర్చలకి పిలిచి ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు.

# హోం సెక్రటరీ రవిగుప్తాతో దిల్ రాజ్ భేటీ



హైదరాబాద్‌జనవరి 3: ప్రజావినికిడి: టాలీవుడ్ అగ్ర నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్ రాజు శుక్రవారం తెలంగాణ హోం శాఖ స్పెషల్ సెక్రటరీ రవి గుప్తాను కలిశారు. ఈ సమావేశంలో ఇండస్ట్రీ డెవలప్మెంట్ కోసం తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రోగ్రామ్స్ గురించి మాట్లాడినట్లు తెలిసింది. అలాగే థియేటర్ల లైసెన్స్‌ల పునరుద్ధరణ ప్రక్రియ సులువుగా అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. మరోవైపు సంధ్య థియేటర్ తొక్కిసలాట వివాదం కారణంగా తెలంగాణ ప్రభుత్వం బెనిఫిట్ షోలను రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే సంక్రాంతికి మూడు పెద్ద సినిమాలు 'గేమ్ ఛేంజర్', 'డాకు మహారాజ్', 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలు రిలీజ్ కానున్నాయి. ఇందులో రెండు సినిమాలకి దిల్ రాజు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోల అనుమతి, భద్రతా చర్యలు తదితర అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. దిల్ రాజుతో పాటు తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు సునీల్ నారంగ్, పలువురు ఎగ్జిబిటర్లు హాజరయ్యారు.

# పింఛన్‌దారులకు ఈపీఎఫ్ఓ గుడ్‌న్యూస్
## ఏ బ్యాంక్ నుంచైనా పెన్షన్ పొందేలా చర్యలు




న్యూఢిల్లీ,జనవరి 3: ప్రజావినికిడి: ఈపీఎస్ పింఛన్‌దారులకు ఈపీఎఫ్ఓ గుడ్‌న్యూస్ చెప్పింది. దేశంలోని ఎక్కడి నుంచైనా, ఏ బ్యాంక్ నుంచైనా పెన్షన్ తీసుకునేందుకు వీలు కల్పించింది. ఇందుకోసం తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ పెన్షన్ పేమెంట్ సిస్టమ్‌నుదేశంలోని అన్ని ప్రాంతీయ కార్యాలయాలకు విస్తరించినట్లు కార్మిక మంత్రిత్వశాఖ తెలిపింది. దీనివల్ల 68 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనకరమని పేర్కొంది. ప్రస్తుతం పెన్షన్ పంపిణీ వ్యవస్థలో డీసెంట్రలైజ్డ్ వ్యవస్థ ఉంది. దీని వల్ల ప్రస్తుతం ఈపీఎఫ్ఓ జోనల్/ప్రాంతీయ కార్యాలయాలు కేవలం 3-4 బ్యాంకులతో మాత్రమే ఒప్పందాలు కలిగి ఉన్నాయి. దీంతో పింఛను ప్రారంభ సమయంలో పింఛనుదారులు ధ్రువీకరణ కోసం సంబంధిత బ్యాంక్‌కు వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. కొత్తగా తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ విధానం వల్ల బ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం తప్పింది. అంతేకాదు పింఛన్ విడుదలైన వెంటనే ఆ మొత్తం ఖాతాలో జమ అవుతుంది. సెంట్రలైజ్డ్ వ్యవస్థ వల్ల పెన్షనర్లు దేశంలోని ఏ ప్రాంతానికి మారినా ఇబ్బంది ఉండదు. ఒక ఆఫీసు నుంచి ఇంకో ఆఫీసుకు పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌ను బదిలీ చేయాల్సిన అవసరం లేదని కార్మిక శాఖ తెలిపింది. ఏ బ్యాంక్‌కు చెందిన ఏ శాఖ నుంచైనా పింఛన్ పొందే వీలుంటుందని తెలిపింది. ముఖ్యంగా రిటైర్మెంట్ తర్వాత సొంత ప్రాంతాలకు తరలివెళ్లే వారికి సెంట్రలైజ్డ్ వ్యవస్థ ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొంది. తొలుత అక్టోబర్‌లో దీన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు. నవంబర్‌లో రెండో దశ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టారు. జనవరి 1 నుంచి పూర్తి స్థాయిలో దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

# నేడే సచివాలయం ఎన్నికలు

హైదరాబాద్:జనవరి 3: ప్రజావినికిడి:
డా.బిఆర్.అంబేద్కర్ తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్ అసోసియేషన్ ఎన్నికలు నేడు జరుగనున్నాయి. ఈ ఎన్నికలను సచివాలయ ఉద్యోగులు సైతం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ ఎన్నికల్లో తామే గెలవాలని పలు శాఖల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. మొత్తం సచివాలయం నుంచి 1,101 మంది ఓటర్లు ఉండగా అందులో సచివాలయం నుంచి 999 మంది, అసెంబ్లీ నుంచి 100 మంది, రాజ్‌భవన్ నుంచి 2 ఓటర్లతో మొత్తం 1,101 మంది అర్హులైన ఓటర్లు ఉన్నారు. దీనికి సంబంధించిన ఎన్నికలు నేడు జరుగనున్నాయి. రికార్డు అసిస్టెంట్ నుంచి అడిషనల్ సెక్రటరీ వరకు ఈ ఓటింగ్‌లో పాల్గొనడానికి అర్హులు. ఈ నేపథ్యంలోనే పలు శాఖల నుంచి అభ్యర్థులు భారీగా పోటీ పడుతున్నారు.

%ఈ పోటీ నేపథ్యంలో పలు శాఖల తరపున తామే గెలవాలన్న ఉద్దేశ్యంతో ఆయా శాఖల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అందులో భాగంగా రహస్య సమావేశాలను నిర్వహించడంతో పాటు కుల, మతం,



ప్రాంతం, వర్గాలుగా విడిపోయి ఈ ప్రచారాన్ని నిర్వహించారు. సచివాలయంలోని జిఏడిలో 193 మంది ఓటరులతో సచివాలయంలోని పెద్ద శాఖగా ఉండగా, ఫైనాన్స్ 115 ఓటర్లతో రెండోస్థానం, మండలి, అసెంబ్లీ 91 ఓటర్లతో మూడోస్థానంలో ఉన్నాయి. ఇక రెవెన్యూ 76 ఓటర్లు, ఆర్ అండ్ బి 53, పంచాయతీరాజ్ 52, ఐ అండ్ సిఏడి 47, హెూంశాఖ 39, ఎంఏయూడి 34, ఏ అండ్ సి 31 ఓటర్లు,వైద్య ఆరోగ్య శాఖ 29 ఓటర్లు, ప్లానింగ్ నుంచి 28 ఓటర్లు, స్కూల్ ఎడ్యుకేషన్ 28 ఓటర్లు, ఎస్సీ డెవలప్‌మెంట్ 27 ఓటర్లు, ఐఎన్‌డి అండ్ సిఏఎం 27 మంది ఓటర్లు, లా 26, హయ్యర్ ఎడ్యుకేషన్ 20, పశుసంవర్ధక శాఖ 20, ఈఎఫ్ఎస్ అండ్ టి 19, విద్యుత్ శాఖ 18, గిరిజన సంక్షేమ శాఖ 15, వైఏటి అండ్ సి 14, ఎల్ఈటి అండ్ ఎఫ్ 14, మైనార్టీ వెల్ఫేర్ 14, బిసి వెల్ఫేర్ 12, డబ్లూసిడి అండ్ ఎస్సీ 11, సిఏఎఫ్ అండ్ సిఎస్ 06, ఐటిఈ అండ్ సి 03, పబ్లిక్ ఎంటర్ ప్రైజేస్ 03, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నుంచి ముగ్గురు ఓటర్లు ఉన్నారు.

అయితే నేడు జరిగే ఎన్నికల్లో ప్రెసిడెంట్ పదవి కోసం 9 మంది, వైస్ ప్రెసిడెంట్ (జనరల్) పదవి కోసం 6 మంది, వైస్ ప్రెసిడెంట్ (ఉమెన్) పదవి కోసం 6, జనరల్ సెక్రటరీ పదవి కోసం 6, అడిషనల్ సెక్రటరీ పదవి కోసం 6, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్) పదవి కోసం 7, జాయింట్ సెక్రటరీ (ఉమెన్) పదవి కోసం 5, జాయింట్ సెక్రటరీ (స్పోర్ట్) పదవి కోసం 5, జాయింట్ సెక్రటరీ (కల్చరల్) పదవి కోసం 4, జాయింట్ సెక్రటరీ (పబ్లిసిటీ) పదవి కోసం 8, ట్రెజరర్ పోస్టు కోసం 5 మంది మొత్తంగా 66 మంది 11 పదవుల కోసం పోటీ పడుతున్నారు. నేడు రాత్రిలోగా ఈ ఎన్నికలు ఫలితాలు వెల్లడవుతాయని అధికారులు తెలిపారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# నాలెడ్జ్ ఎకానమిలో ఉన్నత స్థితికి ఎదగాలి

## హెచ్ఐసీసీ వేదికగా ప్రపంచ తెలుగు సమాఖ్య వేడుకలు

### జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన చంద్రబాబు



హైదరాబాద్,జనవరి 3: ప్రజావినికిడి:

నాలెడ్జ్ ఎకానమిలో తెలుగువారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలిసారి ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. 'అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు..శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటే.. అదే తెలుగుజాతి. తెలంగాణ, ఏపీ, ఆస్ట్రేలియా, అమెరికా.. ప్రపంచ నలుమూలల నుంచి ఇక్కడకు వచ్చారు. వివిధ దేశాల సమాఖ్యల అధ్యక్షులు ఇక్కడకు వచ్చారు. నా జీవితంలో ఇది ఎంతో సంతోషకరమైన రోజు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. తెలుగు భాష, సంప్రదాయాలు, సంస్కృతిపై ఇష్టం, గౌరవంతో ప్రపంచ నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి వచ్చారు. నిజం చెప్పాలంటే.. ఏపీ, తెలంగాణలో ఉండే తెలుగువారికంటే భాష, సంప్రదాయాలను కాపాడేది విదేశాల్లో ఉండే తెలుగువారేనని అన్నారు. 'ఏం చేయాలన్నా ఒక దూరదృష్టి ఉండాలి. ఒక నిర్దుష్టమైన ఆలోచన ఉండాలి. భవిష్యత్‌లో జరగబోయే విషయాలను మనం ముందుగానే ఆలోచించాలి. తగిన విధంగా ముందుకు వెళ్లగలిగితే ఏదైనా సాధ్యమే. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ. 25 సంవత్సరాల్లో ఇది సాధ్యమైంది. తెలుగువారు ఎక్కడున్నా రాణిస్తున్నారు. 1996లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. ఐటీ తిండి పెడుతుందా అని అప్పట్లో ఎంతో మంది హేళన చేశారు. సెల్‌ఫోన్లు ప్రమోట్ చేస్తే.. ఏమన్నా ఉపయోగమా? అని ప్రశ్నించారు. కానీ ఈరోజు నాలెడ్జ్ ఎకానమిలో తెలుగువారు దూసుకెళ్తున్నారు. ఐటీలో రాణిస్తున్నవారు తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలి. ఆనాడు తెదేపా ప్రభుత్వం వేసిన పునాది కారణంగానే ఇక్కడ ఆదాయం పెరిగింది. చదువు, సంపద, జనాభాకు అవినాభావ సంబంధం ఉంటుంది. కొన్ని దేశాల్లో జనాభా రేటు తగ్గిపోతోంది. జపాన్, జర్మనీ దేశాలు భారతీయుల వైపు చూస్తున్నాయన్నారు. 'దేశ విదేశాల్లో తెలుగువారు గొప్పగా రాణిస్తున్నారు. తెలుగువారు ఎక్కడున్నా పరస్పరం సహకరించుకోవాలి. ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలి. ఏ ఏ రంగాల్లో అవకాశాలు ఉన్నాయో తెలుగువారికి బాగా తెలుసు. విజన్ 2047తో ముందుకెళ్తున్నాం. 2047 నాటికి మనం ప్రపంచంలోనే మొదటి, రెండో స్థానంలో ఉంటాం. చిన్న ఆలోచనతో అనేక మంది తెలుగువారు కోటీశ్వరులు అయ్యారు. చిన్న ఆలోచనతో ర్యాపిడోను స్థాపించి గొప్పగా రాణించారు. కో-వర్కింగ్ స్పేస్ ద్వారా వేలమందికి ఉపాధి కల్పిస్తున్నారు. వినూత్నంగా ఆలోచిస్తే మరింత రాణిస్తారు. జీరో పావర్టీ మన లక్ష్యం కావాలి. 90 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత మనది. టాప్-10లో ఉన్న తెలుగు పారిశ్రామికవేత్తలు ఇతరులకు మెంటార్‌గా ఉండాలి. ఎక్కడున్నా.. ఎలా ఉన్నా.. పుట్టిన రాష్ట్రాన్ని మర్చిపోవద్దు. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్. టెక్నాలజీని సరిగా వినియోగించుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు. తెలుగు వారికి గౌరవం తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్. తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి ఎంతో సేవ చేశారు. తెలుగు భాష వికాసానికి రామోజీరావు ఎంతో కృషి చేశారు' అని చంద్రబాబు అన్నారు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని సంఘటిత పరిచి... తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, సంప్రదాయ విలువలు, తెలుగు జాతి వారసత్వ సంపదను పరిపుష్టం చేస్తూ నేటితరం, భావితరాలకు అందించే లక్ష్యంతో సమావేశాలు, చర్చలు, సమాలోచనలు, కళా ప్రదర్శనలు నిర్వహించనున్నారు. వివిధ రంగాలకు చెందిన తెలుగు ప్రముఖులు, సినీ నటులు, విదేశాల్లో ఉన్న తెలుగు సంఘాల ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారు. 5వ తేదీన జరిగే ముగింపు వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరు అవుతారని సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరాదత్ తెలిపారు. ప్రపంచ తెలుగు సమాఖ్యకు 1993లో శ్రీకారం చుట్టారు. తొలి మహాసభలు 1996లో హైదరాబాద్‌లో జరిగాయి. దాదాపు 30 ఏళ్లకు మళ్లీ ఇప్పుడు రెండోసారి నగరంలో నిర్వహిస్తున్నారు. రెండేళ్లకు ఒకసారి తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, సింగపూర్, దుబాయ్, మలేసియాలలో మహాసభలు జరిగాయి.

# ఫసల్‌బీమాపై అవగాహన కల్పించాలి

### పథకం పొడించిన నేపథ్యంలో రైతుల్లో చర్చ చేయాలి



న్యూఢిల్లీ,: 2026 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పొడిగింపునకు కేంద్రం ఆమోదించింది. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని కొనసాగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన నేపథ్యంలో ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలి. అలసు ఎంతమంది రైతులు ఇందులో చేరారో, దాని ప్రయోజనం సమకూరుతుందా లేదా అన్నది కూడా ఆలోచన చేయాలి. దేశంలో పంటల బీమా అన్నది ఓ వృధా ప్రయాసగా మారింది. అలా కాకుండా పక్కగా అమలు జరగాలి. రైతులకు పంటల బీమాపై అవగాహన ఉండాలి. మొత్తం 69,515.71 కోట్ల బడ్జెట్‌తో 2025-26 వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. కొత్త సంవత్సరం మన దేశ ప్రజల జీవితాల్లో ఆనందం, శ్రేయస్సును తీసుకురావడంతోపాటు అభివృద్ధి చెందిన భారతదేశంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని మనం నెరవేర్చగలుగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పాటు బియ్యం ఎగుమతి విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. అభివృద్ధి చెందిన భారతదేశం సాధించడానికి 2024 సంవత్సరం ప్రాతిపదికగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచి వారిని స్వావలంబన చేసే దిశగా విశేష కృషి జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో 2024వ సంవత్సరం అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్య సాధనకు పునాదిగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చౌహాన్ అన్నారు. గత పదేళ్లలో వ్యవసాయ రంగంలో అపూర్వమైన విజయాలు సాధించామన్నారు. వ్యవసాయం, రైతులకు సంబంధించిన అనేక ముఖ్యమైన బహుమతులను ప్రధాని ప్రతి మంత్రివర్గానికి అందించారన్నారు. రైతులకు సేవ చేయడమే మోదీ ప్రభుత్వానికి దేవుడి పూజతో సమానమన్నారు. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన' విడుదలతో ప్రధానమంత్రి తన మూడవ దఫాను ప్రారంభించి 9.26 కోట్ల మంది రైతులకు నేరుగా రూ.20 వేల కోట్లు పంపారని తెలిపారు. అంతేకాకుండా, 109 వాతావరణ అనుకూల రకాల పంటలను రైతులకు అంకితం చేశారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కోసం 14 ఖరీఫ్ పంటలపై కనీస మద్దతు ధరను పెంచడానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. బియ్యంపై కనీస ఎగుమతి ధరను తొలగించామని, బాస్మతియేతర వైట్ రైస్ వ్యాపారంపై భారత్-ఇండోనేషియా మధ్య ఎంఓయూ కుదిరింది. భారతదేశం ఒక మిలియన్ మెట్రిక్ టన్నుల బాస్మతియేతర తెల్ల బియ్యాన్ని ఎగుమతి చేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రూ. 69,515.71 కోట్ల వ్యయంతో 2025-26 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని కొనసాగించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024లో 4 కోట్ల మందికి పైగా రైతులు లబ్ది పొందారు, ఈ పథకాన్ని 2026 వరకు పొడిగించినట్లు శివరాజ్ సింగ్ వెల్లడించారు. ఈ నిర్ణయం 2025-26 నాటికి దేశవ్యాప్తంగా రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను నష్టపరిచేందుకు సహాయపడుతుంది. ఇంకా, పథకం అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం వల్ల పారదర్శకతగా పరిష్కారం దొరుకుతుందన్నారు. అలాగే, రూ. 824.77 కోట్ల కార్పస్‌తో ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫండ్ (ఈఎం÷) ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రి తెలిపారు. ఈ ఫండ్ జఇ÷ూ-÷ఇఅఊ, చిఎఔఆ÷ూ వంటి సాంకేతిక కార్యక్రమాలకు అలాగే పథకం కింద పరిశోధన, వ్యవసాయాభివృద్ధి అధ్యయనాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఉపయోగించడం జరుగుతుందన్నారు. సాంకేతికత ఆధారిత దిగుబడి అంచనాలకు కనీసం 30 శాతం వెయిటేజీతో దిగుబడి అంచనా కోసం రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తుంది. ప్రస్తుతం తొమ్మిది ప్రధాన రాష్ట్రాలు దీనిని అమలు చేస్తున్నాయి. వాటిలో ఆంధప్రదేశ్, అస్సాం, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి. ఇందులో ఇతర రాష్ట్రాలను కూడా వేగంగా చేర్చుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. జఇ÷ూ-÷ఇఅఊ విస్తృత అమలుతో, పంట కోత ప్రయోగాలు, సంబంధిత సమస్యలు క్రమంగా ముగుస్తాయని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. ఇక ఈశాన్య రాష్ట్రాల రైతులందరినీ ప్రాధాన్యతా ప్రాతిపదికన సంతృప్తిపరిచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, మరింత ముందుకు సాగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. అయితే, ఈ పథకం స్వచ్ఛందంగా, ఈశాన్య రాష్ట్రాలలో స్థూల పంటల విస్తీర్ణం తక్కువగా ఉన్నందున, అవసరమయ్యే నిధులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు.

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందడి

### వైకుంఠ ద్వారదర్శనం కోసం ఏర్పాట్లు



తిరుమల,జనవరి 3: ప్రజావినికిడి: తిరుమలలో జనవరి 10 నుండి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. తిరుమలలోని పలు ప్రాంతాలను అదనపు ఇఒ, జెఇఒ వీరబ్రహ్మం, జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీధర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో అదనపు ఇఒ మాట్లాడుతూ.. వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేసే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో శ్రీవారి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. జనవరి 10, 11, 12వ తేదీలలో అధిక సంఖ్యలో యాత్రికులు రానున్న నేపథ్యంలో అధికారులతో చర్చించి పూర్తి స్థాయిలో ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. దర్శనానికి విచ్చేసే విఐపిలకు వారికి అందించే పాసులలోనే దర్శన సమయం, పార్కింగ్ ప్రాంతం, ప్రవేశ, నిష్క్రమణ గేట్ల వివరాలు పొందిపరిచనున్నట్లు తెలిపారు. విఐపిలు, యాత్రికులు తమకు కేటాయించిన సమయం ప్రకారం మాత్రమే దర్శనానికి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యాత్రికులు తమ పాదరక్షలను గదులలో, వారి వాహనాలలో వదలి రావాలన్నారు. అధిక రద్దీ నేపథ్యంలో తోటి యాత్రికులకు ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్యాని పాటించాలని, వ్యర్థాలను టిటిడి ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేయాలని కోరారు.

# ట్రంప్ రాకకకు ముందే అనేక డిమాండ్లు

### ఓపిటిపై అప్పడే మొదలైన ఆందోళనలు



వాషింగ్టన్,జనవరి 3: ప్రజావినికిడి: ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వకరించడానికి ముందే అనేక అంవాలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. ఇందులో వీసాలు మొదలు, ఓపిటి వరకు చర్చకు తెరతీసాయి. ఇదే సమయంలో అంతర్జాతీయ విద్యార్థులు పని అనుభవం సంపాదించేందుకు వాడే ది ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) ప్రోగ్రామ్‌కు ముగింపు పలకాలన్న ఒత్తిడి పెరుగుతోంది. అమెరికన్లకు లభించాల్సిన జాబ్స్‌ను ఈ ప్రోగ్రాం కింద వచ్చిన విదేశీ విద్యార్థులు ఎగరేసుకుపోతున్నారనే ఆందోళనలు తీవ్రమయ్యాయి. సంప్రదాయ మార్గాలను బైపాస్ చేసి.. దీర్ఘకాలిక వలసలకు కూడా దీనిని విద్యార్థులు వాడుకొంటున్నారనే విమర్శలొస్తున్నాయి. వాస్తవానికి ఓపీటీ కార్యక్రమాన్ని తాత్కాలికంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోసం వినియోగిస్తారు. దీనికింద ఎఫ్-1 వీసా ఉన్న విద్యార్థులు స్టెమ్ డిగ్రీ పూర్తి చేస్తే అమెరికాలో మూడేళ్లపాటు పనిచేసే అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమానికి ఆ దేశ కాంగ్రెస్ అనుమతి లేదని విమర్శకులు తరచూ ప్రస్తావిస్తుంటారు. అంతేకాదు.. ఈ విద్యార్థులు అమెరికన్ స్టూడెంట్లతో కలిసి ఉద్యోగాల కోసం పోటీపడుతున్నారని ఆరోపిస్తున్నారు. అమెరికా జాబ్ మార్కెట్‌కు దీన్ని దొడ్డిదారిగా అభివర్ణిస్తుంటారు. అమెరికా టెక్ వర్కర్స్ గ్రూప్ ఈ ప్రోగ్రామ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 'ఓపీటీకి అతిథి ఉద్యోగుల స్కీమ్. దీనికి విదేశీ విద్యార్థుల ఇంటర్న్‌షిప్ అనే ముసుగు వేశారు. విశ్వవిద్యాలయాలు చదువుకు బదులు వర్క్‌పర్మిట్లను విక్రయిస్తున్నాయి. ట్రంప్ అమెరికాను రక్షించేందుకు, ఇక్కడి విద్యార్థులకు ఎదురయ్యే అన్యాయమైన పోటీని తొలగించేందుకు.. ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌ను ముగించాలని కోరింది. ఇప్పటికే వాషింగ్టన్ అలయన్స్ ఆఫ్ టెక్నాలజీ వర్కర్స్ ఓపీటీపై 2023లో కోర్టును ఆశ్రయించింది. ఇది అమెరికా ఉద్యోగులకు హాని చేస్తోందని ఆరోపించింది. కానీ, కింది కోర్టు మాత్రం ఈ ప్రోగ్రామ్‌ను సమర్థించింది. మరోవైపు కొందరు చట్టసభ సభ్యులు అసలు ఈ కార్యక్రమాన్నే రద్దు చేయించేందుకు సన్నద్ధమవుతున్నారు. భారత విద్యార్థులు వృత్తిపరమైన అవకాశాలు.. హెచ్1బీ వీసాల కోసం ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌పైనే ఆధారపడతారు. ఇప్పుడు ట్రంప్ వచ్చాక దీనిపై సమీక్షిస్తే నష్టపోయేది భారతీయ విద్యార్థులే.

# త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైల్లు

**180 కిమీ వేగంతో**

**దూసుకు పోయేలా పరీక్షలు**

**అన్ని పరీక్షల్లోనూ నెగ్గినట్లు గుర్తింపు**



న్యూఢిల్లీ,: త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు కూడా మనలను పలకరించ బోతున్నాయి. ఇప్పటికే వందేభారత్ రైళ్లు సంచలనంగా మారడంతో పాటు, ప్రయాణికులు కూడా బాగా ఆదరిస్తున్నారు. రైల్వేల చరిత్రలో ఇవి విప్లవాత్మకంగా మారయి. ఈ క్రమంలో దేశంలో మొట్టమొదటిసారిగా వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలు ఎక్కించేందుకు రైల్వే శాఖ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే రైలు వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకున్నట్లు తెలిసింది. ఈమేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ వీడియోను షేర్ చేశారు. అందులో వందే భారత్ స్లీపర్ రైలు 180కిలోమీటర్ల వేగంతో రయ్‌రయ్‌మంటూ దూసుకెళ్లింది. అంత వేగంలోనూ రైల్లో సీటు వద్ద ఉన్న ట్రేపై పెట్టిన గ్లాసులో చుక్క నీరు కూడా కింద పడకపోవడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సూచనల మేరకు రాజస్థాన్‌లోని కోటా రైల్వే డివిజన్‌లో ఈ పరీక్షలు నిర్వహించారు. తొలుత జనవరి 1న రైలును 130 కి.మీ వేగంతో నడిపారు. ఆ తర్వాత వేగాన్ని 140, 150, 160కి పెంచారు. తాజాగా గురువారం ఈ వేగాన్ని గంటకు 180 కిలోమీటర్లకు పెంచారు. రాజస్థాన్‌లోని కోటా నుంచి లబాన్ స్టేషన్ల మధ్య 180 కిమీ వేగంతో దూసుకెళ్లింది. ఆ సమయంలో సాధారణ ప్రయాణికులను సమం చేసేంత బరువును రైల్లో ఉంచారు. విభిన్నమైన ట్రాక్ పరిస్థితుల్లో దీన్ని పరీక్షించారు. వచ్చే నెలలోనూ ఈ ట్రయల్స్ కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. మరికొన్ని నెలల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలెక్కించే అవకాశాలున్నాయి. ఈ స్లీపర్ రైల్లో మొత్తం 16 బోగీలు ఉంటాయని అందులో 10 థర్డ్ ఏసీకి, 4 సెకండ్ ఏసీకి, ఒక బోగీ ఫస్ట్ ఏసీకి కేటాయించారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. వందే భారత్ స్లీపర్ రైలులో సీటింగ్‌తో పాటు లగేజీ కోసం రెండు బోగీలు అందుబాటులో ఉంటాయి. కొత్తగా సిద్ధం చేసిన వందేభారత్ స్లీపర్ కోచ్ రైలు పరీక్షల నిమిత్తం ఇటీవల కోటకు వచ్చింది. అక్కడ దానిపై బరువు ఉంచి, వేర్వేరు వేగంతో ఖాళీగా రన్ చేయడం ద్వారా పరీక్షించారు. అందులో బ్రేకింగ్ సిస్టమ్, ఎయిర్ సస్పెన్షన్, కప్లర్ ఫోర్స్‌లను పరీక్షించారు. ఈ రైలును గంటకు 180 కి.మీ వేగంతో నడిపారు. ఈ పరీక్ష డిసెంబర్ 31 నుంచి కోట రైల్వే డివిజన్‌లోని ఢిల్లీ-ముంబై రైల్వే ట్రాక్‌పై ప్రారంభమైంది. ఇందులో వందే భారత్ ట్రయల్ మొదట నాగ్డా మధ్య.. తర్వాత సవాయి మాధోపూర్, కోట మధ్య నిర్వహించబడుతోంది. ఈ పరీక్షల అనంతరం పూర్తి నివేదికను రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే బోర్డుకు పంపనుంది. కోటా నాగ్డా రైల్వే సెక్షన్‌లోని రోహల్ ఖుర్ద్, చౌమహ్లా మధ్య మొదట్లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులతో సమానమైన బరువుతో నడిచింది. ఇందులో మొదట్లో 130, తర్వాత 140, తర్వాత 150 స్పీడ్‌తో ట్రయల్‌ను తీసుకున్నారు. దీని తర్వాత రైలును జనవరి 1న 160 వేగంతో, రోహల్ ఖుర్ద్ విక్రమ్‌ఘర్‌లో 177 వేగంతో అదే ట్రాక్‌పై పరీక్షించారు. అలాగే రోహల్ ఖుర్ద్, కోటా మధ్య 40 కిలోమీటర్ల దూరంలో 180 కి.మీ వేగంతో రైలు ట్రయల్ చేశారు. ఇందులో భాగంగా వందేభారత్ స్లీపర్ టెస్టింగ్ మూడో రోజు గురువారం కూడా జరిగింది. దీని కింద కోటా నుంచి లాబన్ మధ్య 30 కిలోమీటర్ల దూరంలో ప్రయాణికుల సమాన బరువును ఉంచుతూ వందే భారత్ 180 కి.మీ వేగంతో నడపబడింది. ఇవి సక్సెస్ అయితే ఇక ప్రయాణగమ్యం తగ్గి ప్రయాణం సుఖవంతంకానుంది.



# నాన్న అలా అంటాడనుకోలేదు

## : కీర్తిసురేష్

హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల తన చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో వీరిద్దరి పెళ్లి జరిగింది. 15 ఏళ్ల ప్రేమకథను రోజుకో ఎపిసోడ్‌లాగా కీర్తి పంచుకుంటున్నారు. బేబీజాన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా క్రిస్టియన్ పద్ధతి గురించి మాట్లాడుతూ.. ఆంటోనీ కుటుంబ ఆచారాలకు అనుగుణంగా ఆ సంప్రదాయం లో పెళ్లి చేసుకున్నామన్నారు. "క్రిస్టియన్ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాక మా నాన్నతో మాట్లాడాను. 'నాన్నా.. ఈ సంప్రదాయం ప్రకారం వధువును ఆమె తండ్రి పెళ్లి వేదిక పైకి తీసుకురావాలి. నా కోసం మీరు కూడా ఆ విధంగా చేస్తారా?' అని అడిగా. 'తప్పకుండా చేస్తాను. మనం రెండు సంప్రదాయాల్లో వివాహం జరుపుతున్నాం. కాబట్టి నేను కూడా ఆ పద్ధతులు పాటిస్తాను' అని ఆయన బదులిచ్చారు. ఆ మాట నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. నేను చెప్పిన దానికి ఆయన అంగీకరిస్తారని అసలు ఊహించలేదు. కానీ ఆయన నా కోసం ఆ విధంగా చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని కీర్తి సురేశ్ తెలిపారు. ఇటీవల బేబీజాన్ ఈవెంట్‌కు వెళ్లిన ఆమె పసుపుతాడు (మంగళసూత్రం)తో హాజరు కావడంపై ఆమె స్పందించారు. "దక్షిణాదిలో ఒక సంప్రదాయం ఉంది. పెళ్లి సమయంలో వధువు మెడలో వరుడు పసుపుతాడు కడతాడు. దానిని మేమెంతో పవిత్రంగా భావిస్తాం. పెళ్లైన కొన్ని రోజులకు ఒక మంచి ముహూర్తం చూసి మంగళ సూత్రాలను బంగారు చైన్‌లోకి మార్చుకుంటాం. జనవరి చివరివరకూ మంచి రోజులు లేవు. అప్పటివరకూ నేను ఎక్కడికి వెళ్లినా పసుపు తాడు తో కనిపిస్తాను" అని తెలిపారు. ఆంటోనీ, కీర్తి 15 ఏళ్లగా ప్రేమలో ఉన్నారు. కీర్తి కంటే అతను ఏడేళ్ల పెద్దవాడు. అందరిలాగే రిలేషన్‌లో ఉన్నప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని కీర్తి చెప్పారు. కొవిడ్ సమయంలో కలిసి ఉన్నామని, 2022లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నామని కీర్తి అన్నారు. పెద్దల అంగీకారంతో ఈ జంట డిసెంబర్‌లో వివాహబంధంలోకి అడుగుపెట్టింది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో గోవాలో పెళ్లి జరిగింది.



# 12 ఏళ్లకు థియోటర్లలోకి విశాల్ సినిమా

తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విశాల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. విశాల్ నటించిన చిత్రాల్లో ఒకటి మదగజరాజ. యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రాన్ని సుందర్ సీ డైరెక్ట్ చేశాడు. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో నటించారు. 2013 పొంగళ్ కానుకగా జనవరిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలతో వాయిదా పడ్డది. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయింది. జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ చిత్రం జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. అజిత్‌కుమార్ నటించిన విదాముయార్చి సంక్రాంతి బరిలో నుంచి తప్పుకోవడంతో విశాల్ టీం ఈ నిర్ణయం తీసుకుందట. ఈ చిత్రానికి విజయ్ ఆంటోనీ సంగీతం అందించాడు. మరి దశాబ్దం తర్వాత థియేటర్లలోకి వస్తున్న ఈ సినిమాకు ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.

# కోటి రూపాయలు ఇస్తాను.. కానీ పుస్తకాలు ఇవ్వను

## : పవన్‌కళ్యాణ్




విజయవాడలోని ఇందిరాగాంధీ మైదానంలో 35వ బుక్ ఫెస్టివల్ ప్రారంభమయిన విషయం తెలిసిందే. ఈ బుక్ ఫెస్టివల్‌ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జనవరి 2న సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. 234 స్టాళ్లతో అనేకమంది ప్రచురణకర్తలు ఈ మహోత్సవంలో పాల్గొననున్నారు. సాహితీ నవజీవన్ బుక్ లింక్స్ అధినేత పిడికిలి రామకోటేశ్వరరావు పేరును ఈ బుక్ ఫెస్టివల్ ప్రాంగణానికి పెట్టారు. ప్రధాన సాహితీవేదికకు ఈనాడు అధినేత దివంగత రామోజీరావు పేరు పెట్టారు. విద్యార్థుల కార్యక్రమాలు జరిగే ప్రతిభా వేదికకు దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటాపేరు పెట్టారు. ఈ పుస్తక మహోత్సవం 2వ తేదీనుంచి 12వ తేదీ వరకు జరుగనున్నాయి. అయితే ఈ బుక్ ఫెస్టివల్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కోటి రూపాయలు అయిన ఇవ్వడానికి వెనుకాడను కానీ నా దగ్గర పుస్తకాలు ఉన్న ఇవ్వడానికి ఆలోచిస్తాను. పుస్తకాన్ని ఇవ్వాలి అంటే నా సంపదను ఇచ్చినట్లే అని నాకు అనిపిస్తుంది. కర్ణుడు కవచ కుండలాలను కోసేస్తే ఎలా బాధ పడుతాడో తెలీదు కానీ.. నా పుస్తకం ఇవ్వాలంటే కింద, మీద పడిపోతాను అంత మమకారం పుస్తకాలు అంటే అని పవన్ చెప్పుకోచ్చాడు. పుస్తక పఠనం లేకపోతే నేను ఏలా ఉండేవాడినో అనిపిస్తది. నేను ఇంటర్ కూడా ఎందుకు ఆపేశాను అంటే నేను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో, క్లాస్ రూంలో లేదు అందుకే ఇంటర్ ఆపేశాను. రవీంద్రనాథ్ ఠాగూర్ స్కూలుకి వెళ్లకుండా ఇంట్లోనే కూర్చొని చదువుకున్నాడు.. నేను ఠాగూర్ గారి ప్రేరణతో ఆయన లాగే చెట్లు, మొక్కలు చూస్తూ పుస్తకాలు పెట్టుకొని ఉండిపోయాను అంటూ పవన్ కళ్యాణ్ చెప్పుకోచ్చాడు.

# ఫుల్ స్టంటింగ్‌తో వస్తున్న బెల్లంకొండ శ్రీనివాస్



టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ యంగ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి12. మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. మహేశ్ చందు తెరకెక్కిస్తున్నారు. కాగా నేడు బెల్లంకొండ బర్త్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త పోస్టర్ ఒకటి షేర్ చేశారు. కొండపైన అటవీ ప్రాంతంలో గాలులు, మంటల మధ్య రైడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న లుక్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. త్వరలోనే బిగ్ స్క్రీన్‌పై హై ఆక్టేన్ ఎక్స్‌పీరియన్స్‌ను ఫీల్ అయ్యేందుకు రెడీగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఈ మూవీలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.



# విలనిజం చూపించేందుకు సిద్ధమైన ఉదయభాను

బుల్లితెర యాంకర్లు ఎంతో మంది వెండితెరపై తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఈ జాబితాలో సుమ, ఝాన్సీ, రష్మీ, శిల్పా చక్రవర్తి, అనసూయ ఇలా ఎంతో మంది ఉన్నారు. వీరిలో ఉదయభాను కూడా ఒకరు. తొలి నుంచీ కూడా ఉదయభాను టాలీవుడ్ పై ఫోకస్ చేస్తూనే ఉంది. సరైన పాత్రలు మాత్రం ఆమెకు రాలేదు. దీంతో, ఆమె ఐటెం సాంగ్స్ కూడా చేసింది. తాజాగా మరో యాంగిల్ ను చూపించేందుకు ఉదయభాను రెడీ అవుతోంది. విలన్ గా సత్తా చాటేందుకు భాను సిద్ధమయింది. సత్యరాజ్ ప్రధాన పాత్ర పోషిస్తున్న 'బార్బరిక్' సినిమాలో ఉదయభాను విలనిజం చూపించబోతోందట. ఈ చిత్రానికి శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుందట.

# మగాళ్లు శృంగారం చేయకండి

## : చిన్మయి శ్రీపాద



చిన్మయి శ్రీపాద.. ఈ పేరు అంటేనే కొంతమందికి హడల్, మరికొందరికి కోపం, చిరాకు ఇంకొందరికి ప్రేమ, అభిమానం. ఈ అభిప్రాయాలన్నీ కేవలం ఆమె కళ సృజనాత్మకత గురించి మాత్రమే కాదు. ఆమె తనకంటూ ఒక అభిప్రాయం, స్టాండ్, పర్సనాలిటీని క్రియేట్ చేసుకున్నాక చాలా మందికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. బహిరంగంగాను, సోషల్ మీడియా ద్వారాను ఆమె సొసైటీలో మహిళలు పేస్ చేస్తున్న సమస్యలపై పోరాటం చేస్తుంటుంది. తాజాగా ఓ నెటిజన్ చేసిన ట్వీట్ కి దిమ్మదిరిగిపోయే కౌంటర్ ఇచ్చి మరోసారి వార్తల్లో నిలిచింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. 2024 సంవత్సరం పూర్తికావడంతో చాలా సంస్థలు వాళ్ళ సేల్స్, అచీవ్ మెంట్స్ తదితర అంశాలని షేర్ చేశాయి. ఈ నేపథ్యంలోనే.. ప్రముఖ హోమ్ డెలివరీ గ్రోసరీస్ సంస్థ బ్లింక్ ఇట్ సీఈఓ ఒక్క రోజులోనే తమ యాప్ ద్వారా లక్షకు పైగా కండోమ్స్ సేల్ చేసినట్లు ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే ఓ నెటిజెన్.. ఇలా అయితే వర్జిన్ అమ్మాయిలు భార్యలుగా దొరకడం కష్టమే.. అంటూ ట్వీట్ చేశాడు. దీనికి చిన్మయి స్పందిస్తూ.. "మగాళ్ల పెళ్ళికి ముందు అమ్మాయిలతో శృంగారం చేయడం ఆపండి. మీ అన్నదమ్ముల్ని, ఫ్రెండ్స్ ని పెళ్లి అయ్యేదాకా అలాంటి పని చేయొద్దని చెప్పండి" అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. దీంతో ఈ వార్త తెగ వైరల్ అవుతోంది. మీటూ మూవ్‌మెంట్‌లో భాగంగా ప్రముఖ తమిళ గేయ రచయిత వైరముత్తు, పలువురు ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులపై ఆమె సంచలన కామెంట్స్ చేశారు. ఎందరో మహిళలలకు ఆమె అండగా నిలుస్తూ పోరాటం చేస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613